క్లుప్తంగా

కేఎంసీ ఏఈలుగా బాబు, కుమారస్వామి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లను కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ హెల్త్ ఖమ్మం సబ్ డివిజన్‌లో ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న బాబును, ఇల్లెందు మున్సిపాలిటీలో ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న కుమారస్వామిని కేఎంసీ ఏఈలుగా కేటాయిస్తూ శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వీరు శనివారం విధుల్లో చేరనున్నారు.

దేవాలయ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాసరావు

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లిలో గల షిర్డీ సాయిబాబా, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాల కమిటీ చైర్మన్‌గా గోళ్ల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం దేవాలయంలో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నాక గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు, సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన 'ఇంగ్లిష్‌లో మాట్లాడగలం'

ఖమ్మం సహకారనగర్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్‌లో మాట్లాడగలం(వీ యూ కెన్ లెర్న్) కార్యక్రమాన్ని గురువారం జిల్లాలోని 16 పాఠశాలల్లో ప్రారంభించినట్లు అకాడమిక మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ తెలిపారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు 6వ, 7వ తరగతుల విద్యార్థులతో ఈ మొదటి దశ కార్యక్రమం కింద ప్రారంభించామన్నారు. 16 పాఠశాలల్లో 1,254 మంది విద్యార్థులున్నారన్నారు.

గుంటు మల్లన్న ఆలయ దుకాణాలకు వేలం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని ట్రంక్‌రోడ్‌లో ఉన్న శ్రీ గుంటుమల్లన్న దేవాలయం పరిధిలోని నాలుగు దుకాణాలకు ఆలయ నిర్వాహకులు శుక్రవారం వేలం ప్రక్రియను నిర్వహించారు. ఈ ప్రక్రియలోషాప్ నంబర్ 5కు రూ. 36,500లు, షాప్ నంబర్ 1కి రూ. 20 వేలు, షాప్ నంబర్ 3కు రూ.15 వేలు పలికింది. కొబ్బరి చిప్పల వేలం రూ. 26 వేలకు పలుకగా.. షాప్ నంబర్ 4కు టెండర్లు దాఖలు కాలేదు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకుడు అనిల్‌కుమార్, ఆలయ కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు, ప్రధాన అర్చకులు దాములూరి వీరభద్రరావు, కృష్ణశర్మ పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వైబ్రెంట్ కలాం స్వచ్ఛంధ సంస్థ బాధ్యులు విజయ్‌కలాం ఆధ్వర్యాన శుక్రవారం 700 మంది విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లు అందించినట్లు ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ తెలిపారు.


విద్యార్థులకు పుస్తకాలు..

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలకు చెందిన 300 మంది విద్యార్థులకు ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ జి.కృష్ణ శుక్రవారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్యాంసన్, డైరెక్టర్ కె.అమిత్ బింధాజ్, జి.శ్రీనివాసరావు, డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, డాక్టర్ జె.రవీంద్రబాబు, డాక్టర్ ఏవీవీ శివప్రసాద్ పాల్గొన్నారు.

'హార్వెస్ట్'ఉపాధ్యాయుడికి అవార్డు

ఖమ్మం సహకారనగర్: హైదరాబాద్‌కు చెందిన సహోదయ స్కూల్ కాంప్లెక్స్ ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన సెలబ్రీ టీచర్–2024 అథేనా అరిస్టియా ఇన్స్‌పైరింగ్ టీచర్ అవార్డుకు తమ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు జి.ఉమామహేశ్వరరావు ఎంపికైనట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు తెలిపారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయుడిని అభినందించిమాట్లాడుతూ.. ప్రతి ఏటా రాష్ట్రవ్యాప్తంగా సీబీఎస్‌ఈ స్కూల్స్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఈ అవార్డు ప్రదానం చేస్తారని చెప్పారు.

నీళ్ల కోసం ఆందోళన



ఆందోళన చేస్తున్న నాయకులు, స్థానికులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలోని 26వ డివిజన్‌లో గత 15 రోజులుగా మున్సిపాలిటీ కుళాయిలో నీళ్లు రాకపోవడంతో శుక్రవారం నిరసన తెలియజేస్తూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికారప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఇళ్ల ముందున్న బోర్లను తీసేయడం వల్ల నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, విష్ణు, నాగేందర్, ఆకుల మురళి, చింతమల్ల వీరస్వామి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వరద సాయం..



రఘునాథపాలెం: కలెక్టర్‌కు చెక్కు అందిస్తున్న వీవీపాలెం గ్రామస్తులు



ఖమ్మంఅర్బన్: చెక్కు అందిస్తున్న రామ్స్‌ఫైడ్ అపార్ట్‌మెంట్ నివాసులు



ఖమ్మం సహకారనగర్: నిత్యావసరాలు అందిస్తున్న అభయ ఫౌండేషన్, విహె బాధ్యులు



ఖమ్మంగాంధీచౌక్: నిత్యావసరాలను అందిస్తున్న రాష్ట్ర చిత్రకారుల సంఘాల జేఏసీ ప్రతినిధులు



ఖమ్మంరూరల్: ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందిస్తున్న నాయకులు



తిరుమలాయపాలెం: రోటరీ క్లబ్ ఆధ్వర్యాన నిత్యావసరాలు అందిస్తున్న తహసీల్దార్ రామకృష్ణ



ఖమ్మంవన్‌టౌన్: విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తున్న తుమ్మల యుగంధర్



ఖమ్మం మామిళ్లగూడెం: వంట సామగ్రి, దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు

- **రఘునాథపాలెం/ఖమ్మంసహకారనగర్/ఖమ్మం అర్బన్:** మున్నేరు వరద బాధితుల కోసం వరద సాయాలు కొనసాగుతున్నాయి. ఈనేపథ్యాన రఘునాథపాలెం మండలంలోని వీవీపాలెంకు చెందిన పలువురు మహిళలు వసూలు చేసిన రూ. 92 వేల చెక్కును శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కుతుంబాక కవిత, నాగమణి, గుమ్మడి అనురాధ, గరిడ పద్మ, కొర్లపాటి పద్మ, కృష్ణవేణి, చంద్ర రజిత తదితరులు పాల్గొన్నారు.అలాగే సాంస్కృతిక సారధి, జానపద కళాకారులు తమ వంతుగా విరాళాలు సేకరించగా వచ్చిన రూ.50 వేలను కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు అందించారు. అనంతరం వరద బాధిత నిరుద్యోగ కళాకారులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె పాటల పాగి, మిమిక్రీ సుధాకర్, పరకాల అజయ్, కాల్వకట్ల జాన్, పీడియాల లక్ష్మణ్, ఆరెంపుల సతీష్, ఆదెర్ల శంకర్, అద్దంకి నరసింహరావు, మేడ ముత్తయ్య, బొమ్మెర ముత్యం, నకిరికంటి వెంకటేశ్వర్లు, డప్పు శివ, గుంటి గురవయ్య, పోలూరి రాము, నారాటి చంద్రమోహన్, గాదరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నగరంలోని నేతాజీనగర్‌కు చెందిన రామ్స్‌ఫైడ్ అపార్ట్‌మెంట్ వాసులు రూ.25వేల చెక్కును కలెక్టర్‌కు అందించారు.
- **ఖమ్మంగాంధీచౌక్:** మున్నేరు వరద బాధిత చిత్రకారుల కుటుంబాలకు చిత్రకారుల రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యాన కుటుంబానికి 50 కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూ పీఏఏ, టీఏస్ఏస్ జేఏసీ ప్రతినిధులు తాళ్లపల్లి రాజేశ్వర్, గాజుల శ్రీరామ్, మీసాల నాగేశ్వరరావు, గంజి వార్ రామకృష్ణ, దాసరి సీతారాములు, కొత్తూరు మోహన్, మల్లేష్, ప్రకాష్, బాలకృష్ణ, భిక్షం, భరత్, యాదన్ రావు, కిరణ్, ఉపేంద్రాచారి, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.
- **ఖమ్మం సహకారనగర్:** మున్నేరు వరద బాధితులకు అభయ ఫౌండేషన్ అండ్ సీడ్ యూఎస్‌ఏ, వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్(విహె) ఆధ్వర్యాన శుక్రవారం 500 మందికి 10కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. విహె ఫౌండర్ దేవకి వాసుదేవరావు, మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి రవి, విహె సంస్థ బాధ్యులు జయంతి పటేల్, రాముడు, సుధాకర్, భద్రం, లలిత పాల్గొన్నారు.
- **ఖమ్మంరూరల్:** వరద బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యాన మండలంలోని శ్రీరాంనగర్, ఏదులాపురం గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరాలను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.సురేష్‌నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు భుజంగరావు, శేషురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కస్నాతండాలో వరద బాధిత విద్యార్థులకు హైదరాబాద్‌లోని గ్రీన్‌కో సంస్థ, వైరాకు చెందిన మార్పు స్వచ్ఛంద సంస్థ సహకారంతో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రామావత్ శ్రీరాంనాయక్ నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. అనంతరం వరదల సమయాన 12 మందిని రక్షించిన ఏడుగురు యువకులు, గ్రామపంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా జలగంనగర్ వరద బాధితులకు కల్లూరుకు చెందిన లంకా అప్పలనాయుడు, సత్యవతి దంపతులు అందించిన నిత్యావసరాలు రూరల్ ఎస్‌హెచ్‌ఓ రాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా వీరభద్రం, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణకుమార్ తదితరులు పాల్గొన్నారు.
- **ఖమ్మంఅర్బన్:** నగరంలోని 11వ డివిజన్ కవిరాజ్‌నగర్‌లో గల వరద బాధితులకు అదే కాలనీకి చెందిన పలువురు మహిళలు మందపు విజయలక్ష్మి ఆధ్వర్యాన చీరలు, నిత్యావసర సరుకులు వితరణగా అందించారు. కాంగ్రెస్ జిల్లా నాయకురాలు బండి విజయ, కీసర పద్మజారెడ్డి, సుగుణ, కార్పొరేటర్ సరిపూడి రమాసతీష్, వెంకటేశ్వర్లు, నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే వరదలకు దెబ్బతిన్న ఖమ్మం పట్టణ టూవీలర్స్‌కు చెందిన 15 షాపులకు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ టూవీలర్, ఆటో కన్సల్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యాన రూ.44వేలను జిల్లా అధ్యక్షుడు వంగా కొండలరావుకు అందించారు.
- **ఖమ్మంవన్‌టౌన్:** నయాబజార్ పాఠశాలకు చెందిన వరద బాధిత విద్యార్థులకు తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యాన నోట్ బుక్స్, కంప్యూటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్, పాఠశాల హెచ్‌ఎం సుధారాణి, కళాశాల ప్రిన్సిపాల్ కె.రామారావు, కార్పొరేటర్ రఫీదా ముస్తఫా, నాళం సతీష్, తమ్మిశెట్టి పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.
- **ఖమ్మం మామిళ్లగూడెం:** ముంపు ప్రాంతాలైన ఖమ్మంలోని పద్మావతినగర్‌తో పాటు దానవాయిగూడెంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన రూ.50వేలు విలువ చేసే వంట పాత్రలు, బెడ్ షీట్లు, చీరలను 600 కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, రాష్ట్ర కమిటీ సభ్యులు సాధినేని జనార్దన్‌రావు, జిల్లా కార్యదర్శి సూర్యప్రకాశ్‌రావు, ట్రెజరర్ గోవర్ధన్, ఆంజనేయులు, వెంకటేశ్వరావు, శ్రీహరి, పుల్లయ్య, సుధాకర్, దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే జలగంనగర్‌లో 200 మందికి ఏఐఆర్ఆర్ఎఫ్ ఆధ్వర్యాన దుప్పట్లు, టవళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ ఆర్‌వీ రావు, జీఎస్‌బీవీరావ్, పీవీరావ్, నందూ, విజయకుమార్, నారాయణ, సంగమయ్య,పాల్గొన్నారు.
- **తిరుమలాయపాలెం:** ఆకేరు వరదలతో సర్వం కోల్పోయిన రాకాసితండా ప్రజలకు రోటరీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యాన 78 కుటుంబాలకు శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఆర్ఐ వీరయ్య, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం ప్రత్యేక కేంద్రాలు

- నేటి నుంచి అందుబాటులో ఉండనున్న సిబ్బంది

ఖమ్మంమయూరిసెంటర్: మున్నేరు వరద బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సాయం అందని వారి కోసం కేఎంసీ అధికారులు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. బ్యాంక్ ఖాతాల వివరాలు తప్పుగా నమోదైన వారి కోసం 14 డివిజన్లకు కలిపి తొమ్మిది కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. అక్కడే సిబ్బందిని ఉంచి, వివరాలు సరి చేసేలా చర్యలు చేపట్టారు. 14 డివిజన్లకు చెందిన బాధితుల వివరాలను తప్పుగా ఉంటే వెంటనే సరి చేసేలా చర్యలు చేపట్టారు. దీని కోసం ఒక్కో కేంద్రంలో బిల్ కలెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్లు ఏర్పాటు చేసి, పర్యవేక్షణ బాధ్యతలను ఆర్ఐలకు అప్పగించారు.

ఏర్పాటు చేయనున్న కేంద్రాలు ఇవే..

డివిజన్లు	కేంద్రం
46, 47, 48	నయాబజార్ స్కూల్
59, 60	రామన్నపేట రైతువేదిక
17	గీతాంజలి స్కూల్
28, 29, 30	రాజేంద్ర నగర్ స్కూల్
34, 35	ఉమెన్స్ కళాశాల
11	ఐటీ హబ్ సెంటర్
16	ధంసలాపురం
49	పాత డీఆర్‌డీవో ఆఫీస్
-	కేఎంసీ కార్యాలయం

రోడ్లు, డ్రెయిన్ల మరమ్మతులకు రూ.2 కోట్లు మంజూరు

ఖమ్మంమయూరిసెంటర్: భారీ వర్షాలు, వరదలతో నగరంలోని పలు డివిజన్లలో దెబ్బతిన్న వీధి దీపాలు, రోడ్లు, డ్రెయినేజీల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. ఈనేపథ్యాన కేఎంసీ అధికారులు మరమ్మతుల చేయించేందుకు చర్యలు చేపట్టగా.. వీధి దీపాలు ఏర్పాటు, విరిగిన స్తంభాలను ఏర్పాటుకు రూ.40 లక్షలు, 59వ, 60వ డివిజన్లలో డ్రెయినేజీల మరమ్మతులకు డివిజన్‌కు రూ.25 లక్షల చొప్పున కేటాయించారు. అంతేకాక రోడ్ల మరమ్మతుల కోసం 10వ, 47వ, 48వ డివిజన్లకు రూ.10 లక్షలు చొప్పున, 11వ, 28వ, 30వ, 34వ, 46వ డివిజన్లకు రూ.5 లక్షలు చొప్పున, 16వ, 17వ డివిజన్లకురూ.2 లక్షలు చొప్పున, 29వ డివిజన్‌కు రూ.15 లక్షలు, 32వ డివిజన్‌కు రూ.22 లక్షలు కేటాయించారు. ఈమేరకు 23వ తేదీన టెండర్లను ఓపెన్ చేసి పనులు కేటాయించనున్నారు.

ఎర్రజెండాతోనే ప్రజా సమస్యల పరిష్కారం



ఖమ్మంమయూరిసెంటర్: మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్/తిరుమలాయపాలెం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ ఒక్కరు ఎర్రజెండా బాటలో పయనించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం త్రీటౌన్‌లో ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్‌లో 29వ డివిజన్ మిర్చి ఎగుమతి, కోల్డ్ స్టోరేజ్ శాఖల మహాసభలు మేడబోయిన లింగయ్య, మీనాల మల్లికార్జున్, ఎచ్చ బుజ్జి, ఎచ్చ పీరయ్య అధ్యక్షతన ప్రారంభం కాగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అలాగే తిరుమలాయపాలెంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలు పెరుగుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు వస్తున్నాయని, ఈ రాజకీయ నేపథ్యంలో భవిష్యత్తు వామపక్షాల కార్యకర్తలు అందరూ సమష్టిగా పోరాటాలు నిర్వహిస్తే పార్టీకి తిరుగుండదని చెప్పారు. అనంతరం ఖమ్మం సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రతీ మూడేళ్లకోసారి నిర్వహించే మహాసభల్లో పార్టీ చేసిన కార్యక్రమాలు, నిర్మాణం సమీక్షించుకొని భవిష్యత్తులో మరింత ముందుకుపోవడం కోసం అనేక చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. మహాసభలో నూతన శాఖ కార్యదర్శులుగా 29వ డివిజన్ శాఖ కార్యదర్శిగా నూకల నాగేశ్వరరావు, మిర్చి ఎగుమతి శాఖ కార్యదర్శి ఎచ్చు బుజ్జి, కోల్డ్ స్టోరేజ్ శాఖ కార్యదర్శిగా మీనాల మల్లికార్జున్, ఏకగ్రీవంగా ఎన్నికకాగా, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు, సీపీఎం త్రీటౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్‌రావు, నాయకులు బండారు యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యుడు శీలం వీరబాబు, తదితరులు పాల్గొన్నారు. తిరుమలాయపాలెం సమావేశంలో పార్టీ జిల్లా నాయకుడు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు సుగుణమ్మ,స్వామి, వెంకట్రావు, వెంకన్న, నెర్సుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడలు ప్రారంభం



రఘునాథపాలెం: క్రీడలను ప్రారంభిస్తున్న సీఐ ఉస్మాన్‌షరీఫ్, ఎంఈఓ

రఘునాథపాలెం/తిరుమలాయపాలెం: మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యారు. ఈనేపథ్యాన రఘునాథపాలెం మండలం వీవీపాలెంలో సీఐ ఉస్మాన్‌షరీఫ్, తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీడీఓ సిలార్‌సాహెబ్‌తో కలిసి ఎస్సై కూచిపూడి జగదీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేలా పాఠశాల స్థాయిలోనే క్రీడలపై మక్కువ చూపేలా విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. వీవీపాలెం పాఠశాలలో తొలిరోజు మొత్తం 26 జట్లు పాల్గొనగా కబడ్డీ జూనియర్ విభాగంలో రఘునాథపాలెం ప్రథమ, చిమ్మపుడి ద్వితీయ స్థానంలో, సీనియర్స్ విభాగంలో వీవీపాలెం ప్రథమ, కోయచలక ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పీడీ కల్యాణ్ ఆదర్శ్ తెలిపారు. వాలీబాల్‌లో జూనియర్స్ నుంచి కోయచలక, చిమ్మపుడి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.అలాగే తిరుమలాయపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూల్స్ జల్లేపల్లి, పాతర్లపాడు, బీరోలు, కాకరవాయి, సుబ్లేడు, పిండిప్రోలు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓలు రాములు, శ్రీనివాస్, హెచ్‌ఎంలు విజయకుమారి, శ్రీమన్నారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ రావెళ్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ హనుమంతురావు, మాజీ సర్పంచ్ ఆదినారాయణ, పెసర ప్రభాకర్, పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీఓ సిలార్‌సాహెబ్

తిరుమలాయపాలెం: దివ్యాంగుల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీఓ సిలార్ సాహెబ్ అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెంలోని ఐకేపీ కార్యాలయంలో మండలానికి చెందిన దివ్యాంగులకు ఎస్ఆర్‌డీఎస్ ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యాన స్వయం ఉపాధి శిక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తర్వాత ఎనేబుల్ ఇండియా రాష్ట్ర ప్రతినిధి మల్లికార్జున్ మాట్లాడగా.. ఎస్ఆర్‌డీఎస్ డైరెక్టర్ గడ్డం రాంబాబు, ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు, ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.

'రాయల' సంతాపం

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చావా రామయ్య, నేలకొండపల్లికి చెందిన కొత్తకుండ రామచందర్‌రావు అలియాస్ మైక్ రామచందర్‌రావు (77) శుక్రవారం మృతి చెందారు. ఈమేరకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, నాగరాజు, ఏడుకొండలు, బొందయ్య, అంజిని, నరేష్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

ఖమ్మం సహకారనగర్: వైద్య ఆరోగ్యశాఖలోని ఫీల్డ్ సిబ్బంది ఫేషియల్ అటెండెన్స్‌లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతూ టీఎన్జీవోస్ ఆధ్వర్యాన మెడికల్ సిబ్బంది కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు యూనియన్ బాధ్యులు జైపాల్, గుంటుపల్లి శ్రీనివాస్, పెద్దినేని రాధాకృష్ణ, తాళ్లూరి శ్రీకాంత్, మజీద్ తదితరులు తెలిపారు.

రాళ్ల వాగు కట్టకు రూ.15 లక్షలు మంజూరు

నేలకొండపల్లి: ఇటీవల వచ్చిన వరదలకు మండలంలోని చెరువుమాధారం చెరువు అలుగు వద్ద ఉన్న రాళ్లవాగు బంధం పూర్తిగా కొట్టుకుపోయి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కట్ట నిర్మాణానికి అధికారుల అంచనా వేసి 50 మీటర్ల పోయాల్సి ఉందని నివేదిక అందించడంతో రూ.15 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆన్‌లైన్ టెండర్లు కూడా పూర్తయినట్లు తెలిసింది. ఈమేరకు శుక్రవారం రాళ్లవాగు బంధంను ఇరిగేషన్ ఏఈ నరేష్ సందర్శించి మాట్లాడుతూ.. పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు చెప్పారు.

రుణాలు చెల్లించాలి

రఘునాథపాలెం: రైతులు పంట పెట్టుబడుల కోసం తీసుకున్న రుణాలను పంటకాలం పూర్తి కాగానే సకాలంలో చెల్లిస్తే తక్కువ వడ్డీ పడుతుందని ఏపీజీవీబీ కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కోటపాడులో మాజీ సర్పంచ్ బాతుల రమణసుధాకర్ సమక్షంలో గ్రామంలో బకాయిదారులతో నిర్వహించిన సమావేశం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్, రామనాగయ్య, సుధాకర్, లాలయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ రుణమాఫీ చేయాలి

కామేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేసి, రైతు భరోసా అమలు చేయాలని కొండాయిగూడెం పెద్దచెరువు ఆయకట్టు మాజీ చైర్మన్ యలమద్ది అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పండితాపురం గ్రామంలో ఆయన మాట్లాడారు. వానాకాలం వ్యవసాయ సాగు పనుల్లో నిమగ్నం కావాల్సిన రైతులు, ప్రభుత్వం పెట్టిన కొర్రీల కారణంగా చాలామందికి రుణమాఫీ వర్తించకపోవడంతో బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా హామీపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

వికసిత్ భారత్‌తో ముందుకు



ఖమ్మంరూరల్: బీజేపీ సభ్యత్వాలు ఇస్తున్న పొంగులేటి సుధాకర్‌రెడ్డి

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంరూరల్: బీజేపీలో చేరండి, వికసిత్ భారత్ అనే పిలుపుతో ముందుకు వెళ్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ తమిళనాడు రాష్ట్ర సహ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత బీజేపీలో చేరండి, ప్రపంచ శక్తిగా బీజేపీ అవతరించేలా చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, నున్నా రవి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, సరస్వతి, పాపారావు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రిహాబిలిటేషన్ బుద్ధ సెంటర్ వద్ద బీజేపీ నాయకుడు డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన, ఖానాపురంలో అల్లిక అంజయ్య ఆధ్వర్యాన, ఖమ్మంరూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్‌రెడ్డి, నున్నా రవికుమార్, కె.సుదర్శన్, పృథ్వి, బాణ్యానాయక్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ స్వర్ణోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవాల సభను ఈ నెల 22న ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు సంఘ పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో స్వర్ణోత్సవాల పోస్టర్లను వారు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రాయల రవికుమార్, వి.మనోహర్‌రాజు, ఆవుల అశోక్‌లు మాట్లాడుతూ.. 100 ఏళ్ల ఉస్మానియా ఉద్యమ ప్రాంగణంలో 52 ఏళ్ల జార్జ్ రెడ్డి అమరత్వం, విద్యార్థి అమర వీరుల త్యాగాలను స్మరించుకునేందుకు, పీడీఎస్‌యూ ఉద్యమ పతాకాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22న ఉదయం 10 గంటల నుంచి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాస్, బల్లేపల్లి వెంకటేశ్వర్లు,లక్ష్మి, సంధ్య, సురేష్, వెంకటేష్, లక్ష్మణ్, రవీందర్, మమత, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ యుద్ధభేరి పోస్టర్లు..

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన నవంబర్ 22న వరంగల్‌లో నిర్వహించనున్న విద్యార్థి యుద్ధభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర వర్కింగ్ దామళ్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మంలోని నయాబజార్ కళాశాలలో దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించాక మాట్లాడారు. సంక్షేమ శాఖ మంత్రిని వెంటనే ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో మెస్ చార్జీలను మూడింతలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, నరసింహచారి, వీరేష్, దర్గేష్, రమేష్, సందీప్, రాధిక, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాలపై అవగాహన కల్పించాలి

నేలకొండపల్లి: పోషక లోపాల వలన కలిగే అనర్థాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని తిరుమలాయపాలెం ఐసీడీఓ ప్రాజెక్ట్ సీడీపీఓ బి.సరస్వతి పేర్కొన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని రాజేశ్వరపురంలో గల రైతువేదికలో శుక్రవారం సామూహిక సీమంతాలు, అక్షరాభాస్యాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం చిన్న పిల్లలు, గర్భినులు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బోదులబండ పీహెచ్‌సీ వైద్యాధికారి గీత, సూపర్‌వైజర్లు లక్ష్మీకుమారి, పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడలో సూక్ష్మ జీవుల పాత్ర కీలకం

ఖమ్మం సహకారనగర్: మానవ మనుగడలో సూక్ష్మ జీవుల పాత్ర కీలకమైందని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్‌జాకీరుల్లా అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ సూక్ష్మ జీవుల వారోత్సవాలను పురస్కరించుకుని కళాశాల మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ జి.రేణుక ఆధ్వర్యాన సంబంధిత అంశాలపై సృజనాత్మక పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశామన్నారు. ప్రముఖ కవి అధ్యాపకుడు డాక్టర్ సీతారాం రాసిన మ్యాన్ ఈజ్ ఏ మైక్రోబ్ విద్యార్థులను ఆకట్టుకోగా కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు ఏ.ఎల్.ఎన్ శాస్త్రి, బానోత్‌రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రమాసత్యవతి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.